జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 07 సెప్టెంబర్ 2026 పేజీలు:18





## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ సెప్టెంబర్ 6: (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన కొండేటి వెంకటమ్మరాములు దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు.

వివరాలు 2లో

# అభివృద్ధికి రహదారులే బాట

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
## - రూ.7.20 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన
## - రూ.200 కోట్ల ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పరిశీలన

**గరిడేపల్లి,సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో ఆదివారం రూ.7.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు.గడ్డిపల్లి స్మశానవాటిక నుంచి కొనాయి గూడెం మీదుగా బొలిశెట్టి వారి గూడెం వరకు ఈ రహదారిని నిర్మించనున్నట్లు తెలిపారు. రహదారి సౌకర్యం లేక ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,త్వరి తగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గడ్డిపల్లి శివారులో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను మంత్రి పరిశీలించారు.

మిగతా 2 లో





# సవాల్ కు ప్రతి సవాల్

## - కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ తక్షణమే రాజీనామా చేయాలి రోడ్ల ఆధారాలతో బీఆర్ఎస్ సంచలన సవాల్
## - బినామీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం

**పి.ఎ.పల్లి , సెప్టెంబర్ 06, ( ప్రజా జ్యోతి):**

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంగడిపేట చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, ఇతర ఆధారాలను చూపిస్తూ సమాధానం ఇచ్చారు.పి.ఎ.పల్లి మండలంలో గత పదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హయాంలో పూర్తయిన పి.ఎ.పల్లిమునవత్ తండా రోడ్డుకు రూ.1.90 కోట్లు, అంగడిపేట రోడ్డుకు రూ.1.90 కోట్లు, సూర్యపల్లిగుడిపల్లి రోడ్డుకు రూ.2.72 కోట్లు, కేశవపల్లిగుడిపల్లి సీసీ రోడ్డుకు రూ.1.60 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వారు ప్రదర్శించారు. గుడిపల్లి హెడ్‌క్వార్టర్ రోడ్డుకు సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు.

మిగతా 2 లో

# సవాల్ కు ప్రతి సవాల్

మొదటిపేజీ తరువాయి




ఎమ్మెల్యే 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన రోడ్డు పనులు 1000 రోజులు అవుతున్నా పూర్తి కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రూ. 8.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన మోసంగిముసలమ్మ చెట్టు రోడ్డు పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన 23 ఆయకట్టు రోడ్లు అప్పటి జెడ్పీటీసీ కీర్తిశేషులు తేరా గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక జీవోల ద్వారా తీసుకువచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని, వాటి విషయంలో బాలు నాయక్‌కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా రవీంద్ర కుమార్ వంశపారంపర్య ఆస్తులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబీకుల పేరిట ఉన్నాయని వారు ఆరోపిస్తున్న కార్లు, లోయపల్లి ప్రాంతంలోని భూములు, కార్పొరేట్ ఆసుపత్రి పెట్టుబడులపై అంగడిపేట చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అందుబాటులో లేదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతున్నా పి.ఎ.పల్లి మండలానికి కొత్త నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ తీసుకురాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అంగన్‌వాడీ, రేషన్ డీలర్‌షిప్‌ల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను కూడా వారు చేశారు.

### సెప్టెంబర్ 8న రస్తారోకో

గ్రామీణ ప్రాంతాల్లో త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలను నిరసిస్తూ సెప్టెంబర్ 8న భారీ రస్తారోకో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు కూన్ రెడ్డి  రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్విని-రాజేందర్ రెడ్డి రామాత్ కిషన్, రాయనబోయిన శ్రీను, దీపావత్ నరేందర, తోటకూరి పరమేష్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్,అర్వపల్లి నరసింహ, ఎర్ర యాదగిరి, రమావత్ శీను, కసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కత్తుల రమేష్, సైదులు, లోకేష్ నాయక్, నారాయణదాసు ఎంకన్న, రామస్వామి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి రహదారులే బాట

మొదటిపేజీ తరువాయి



పనుల పురోగతిపై అధికారులను, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకు న్నారు. పనుల్లో జాప్యం సహించే ది లేదని,వెంటనే వేగం పెంచి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. నిధులు సిద్ధంగా ఉన్నందున నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని సూచిం చారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్,గోపాల్,మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, నాయకులు సత్యనారాయణ, మూలగుండ్ల సీతారాంరెడ్డి,ఆరే కృష్ణారెడ్డి,కటకం రమేష్,ఆరెపురి నారాయణ,చింతకాయల సైదులు, పరమేష్,చాందిమియా,తహసిల్దార్ స్రవంతి, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి,నేరేడుచర్ల ఎస్ఐలు శ్రీకాంత్ గౌడ్,గోపాల్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, పలువురు సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని పేర్కొన్నారు.

ప్రజాజ్యోతి
సోమవారం 07 సెప్టెంబర్ 2026

# పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుధ్యం!

## - కాంగ్రెస్ 1000 రోజుల పాలన అంతా మోసమే..

## ముఖ్యమంత్రి తీరు మారకపోతే అడుగడుగునా అడ్డుకుంటాం!

**ప్రజా జ్యోతి)న్యూస్ సెప్టెంబర్ 6 2026 అనంతగిరి మండలం త్రిపురవరం**

అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో “పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుధ్యం” అనే అంశంపై గ్రామస్థాయిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై,ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో ఏదో ఉద్ధరిస్తామని చెప్పి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారు. తన కుర్చీ కాపాడుకోవడానికి ఢిల్లీ పెద్దలకు మూటలు పంపుతున్నారే తప్ప, ప్రజల బాగోగులు పట్టించుకోవడం లేదనీ కేసీఆర్ ఇచ్చిన రూ.2,000 పెన్షన్ ను రూ.4,000 చేస్తామని, రైతులకు, కౌలు రైతులకు మూడు పంటలకు రూ.15,000 ఇస్తామని, ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు ఆ మాటలను అటకెక్కించారు.కేసీఆర్ ప్రభుత్వంలో ‘పల్లె ప్రగతి‘తో పల్లెలు ఎంతో పరిశుభ్రంగా మారాయి. మురికి కాలువల శుభ్రత, దోమల నివారణ మందుల పిచికారీ క్రమం తప్పకుండా జరిగేది. కానీ నేడు పారిశుధ్యం పూర్తిగా పడకేసి, గ్రామాలు మురికి కూపాలుగా, రోగాల నిలయాలుగా మారాయనీ కేసీఆర్ కొత్తగా ఏర్పాటు చేసిన 12,750 గ్రామ పంచాయతీల్లో పల్లెలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బందికి నేడు కనీసం జీతాలు కూడా ఇవ్వలేని దద్దమ్మ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందనీ,గ్రామాల్లో ప్రజలు చనిపోతే దహన సంస్కారాలకు ఇబ్బంది పడకూడదని కేసీఆర్ ప్రతి ఊరిలో వైకుంఠ ధామాలు నిర్మిస్తే, వాటిని రేవంత్ రెడ్డి చులకన చేస్తూ మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు.రాష్ట్రంలో కరెంటు లేదు, నీళ్లు లేవు, సరైన వైద్య సదుపాయాలు లేవు. ఇక గురుకులాల్లో చదువుకునే పేద విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం పెట్టలేక, పురుగుల అన్నం పెడుతూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ మండిపడ్డారు. పరిపాలన బఅ చేతకాక, తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నారు. రాష్ట్రాన్ని సాధించిన



నాయకుడు కేసీఆర్ గారిని పట్టుకొని ఒక సైకోలా ఆయన వాడుతున్న భాషను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు. ఆడా, మగా, పెద్దలు అనే విచక్షణ లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతున్న తీరు దుర్మార్గం.“రేవంత్ రెడ్డికి ఏమాత్రం మానవత్వం ఉన్నా, నోరు అదుపులో పెట్టుకుని పరిపాలనపై దృష్టి సారించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించి, పల్లెల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రతిఘటిస్తాం, అడుగడుగునా ఈ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం“ అని శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# పల్లెల్లో ఘనంగా బోనాల సందడి

**చింతపల్లి సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పల్లెలో ఆషాఢ,శ్రావణ మాసంలో గ్రామ దేవతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకుంటారు.డప్పు వాయిద్యాలు శివసత్తుల పునకాలు, పోతరాజుల నృత్యాలతో గ్రామాల ప్రజలు బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఇందులోనే భాగంగా చింతపల్లి మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు.గ్రామంలో ముత్యాలమ్మ, ఎల్లమ్మ, కాటమయ్య, ఈదమ్మ ఇలా గ్రామంలో కొలువితీరిన గ్రామ దేవతలకు కులాలకు అతీతంగా బోనాలుమెత్తి ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు సంవృధిగా కురావలని గ్రామ లోనో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేడపు అంజయ్య, మాజీ సర్పంచి అనిత నర్సింహా రెడ్డి ఉప సర్పంచి కన్నయ్య, నర్సింహ, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న :దుండిగళ్ల అశోక్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్06,(ప్రజాజ్యోతి):**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని కాన్వా శాంతివనం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన శ్రీక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్ రాష్ట్రస్థాయి అవార్డును అందు కున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి నుంచి మొత్తం 900 దరఖాస్తులను స్వీకరించారు. వీరిలో ప్రతిభ ఆధారంగా 232 మందిని రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక చేయగా, దుండిగళ్ల అశోక్ 79వ స్థానంలో నిలిచారు.ఆదివారం హైదరాబాద్‌లోని కాన్వా శాంతివనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా దుండిగళ్ల అశోక్ అవార్డును అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికై సత్కారం పొందినందుకు శ్రీక్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. అశోక్‌ను అభినందించారు..




# టేకులసోమారం గ్రామంలో ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి

**వలిగొండ సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్)**

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణలో మొట్టమొదట ఫ్లోరైడ్ రహిత నీటిని అందించేందుకు కృషి చేసిన సుజలదాత, వివేకానంద యువజన సంఘాల వారధి, భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతిని మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి చేగూరి వంశీరాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో బాలకృష్ణారెడ్డి చేసిన సేవలను, ప్రజల కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.కార్యక్రమంలో బొల్లెపల్లి స్వామి, రవి, చేగూరి అజయ్, చేగూరి పరమేష్, సైదులు, నరగోని మురళి, నవీన్, జగన్, అనిల్, చరణ్, ఉదయ్, వేశాల భారత్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.



# జిట్టా బాలకృష్ణ రెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## – పాల్గొన్న జిట్టా సతీమణి జిట్టా సునీత రెడ్డి

## – మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి,సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి)**

తెలంగాణ ఉద్యమనేత, స్వర్గీయ,జిట్టా బాలకృష్ణ రెడ్డి,రెండో వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణం లోని జిట్టా విగ్రహానికి వారి సతీమణి జిట్టా సునీత రెడ్డి తో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల,మాట్లాడుతు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎటువంటి ఆశ



లేకుండా తన సొంత డబ్బులతో రాష్ట్ర ప్రజానికాన్ని ఏకం చేసి చివరి శ్వాస వరకు తెలంగాణ కోసం పరితపించి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి రాష్ట్ర సాధనలో భాగ స్వామ్యుడైన జిట్టా బాల కృష్ణరెడ్డి ఎటువంటి పదవులు అనుభ వించకుండ చిన్న వయసులోనే మృతి చెందడం చాలా బాధ కరమైన విషయమని అన్నారు.తెలంగాణ సమాజం జిట్టా ను తమ గుండెల్లో పెట్టుకున్నారని అంతటి మహోన్నత ఈరోజు మన మధ్య లేకపోవడం బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు.జిట్టా ఆశయ సాధన కోసం మనమందరం నడుం బిగించి పని చేయాలనీ పిలుపునిచ్చారు అలాగే జిట్టా కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు నేను బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిట్టా అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.





# ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

## - ముఖ్య అతిధిగా హాజరైన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి)**

భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామంలో మాజీ,సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరిసమక్షంలో పోచమ్మ ముత్యాలమ్మ తల్లుల,బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో మరియు పోచమ్మ ముత్యాలమ్మ గుడి,చుట్టూ బండ్లు బోనాలు తిప్పి ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజాలందరు గ్రామ దేవతల దీవేనలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని బోనాల పండుగను ప్రశాంత వాతావరణం లో,ఆనందో త్సాహాలతో జరుపు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# ప్రగతి వికాస సభ వేలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ సైనికులకు వందనాలు

## - నకిరేకల్ అభివృద్ధికి రూ.339 కోట్ల పనులు

## - మంజూరు చేసిన సీఎం నిర్ణయం పట్ల హర్షం

## - ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ ,సెప్టెంబర్ 6:( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నకిరేకల్ పట్టణంలో శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస సభకు వేలాది మంది ప్రజలు తరలివచ్చి ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు మద్దతు తెలిపారని అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు ప్రధాన లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం రూ.339 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని వివరించారు.వాటిలో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రారంభించగా, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.45.60 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు, రూ.17.50 కోట్లతో నకిరేకల్ పట్టణ రోడ్ల అభివృద్ధి, రూ.12 కోట్లతో నకిరేకల్, చిట్యాల మున్సిపల్ కార్యాలయాల నిర్మాణం, రూ.20 కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, రూ.1.10 కోట్లతో ఎక్సైజ్ కార్యాలయం, రూ.90 లక్షలతో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణ పనులు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం రూ.127 కోట్ల చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు.

**పలు అభివృద్ధి పనులకు హామీలు**

ఆసిఫ్‌నగర్ కెనాల్ ద్వారా సుమారు 60 చెరువులు నింపేందుకు చర్యలుతీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు చెప్పారు.నకిరేకల్ నుంచి తిప్పర్తి వరకు, కట్టంగూర్ నుంచి నల్గొండ వరకు రహదారుల అభివృద్ధితో పాటు కట్టంగూర్ పట్టణంలో అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నకిరేకల్ మినీ



స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. చెరువుగట్టు ఆలయ అభివృద్ధికి కూడా త్వరలో ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు.వెయ్యి రోజుల పాలనలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు.సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనాల వేడుకల్లో పాల్గొన్న కీసర సంతోష్ రెడ్డి

**మోతె సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి ):**

ఆదివారం మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి పాల్గొని భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కోట మధుసూదన్ రెడ్డి, తండు సంజీవ, గోపి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీ లు,420 హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

## - కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై వెలుగు పల్లిలో బీఆర్ఎస్ నిరసన బేరి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు, 420హామీలలో విఫలమైందని ఆరోపిస్తూ మండల పరిధిలోని వెలుగుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు, మండల కమిటీ సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లెపాక రాములు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలు, రైతు భరోసా, పంటల మద్దతు ధర, రుణమాఫీ తదితర అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజల్లో చర్చ జరగాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్ కే యాకోబు, చిట్యాల మల్లయ్య, పరమేష్, గుడిపాటి వీరయ్య, సోమేష్, యాదగిరి రెడ్డి,వెంకన్న, జలంధర్, వెంకన్న, శ్రీహరి, ఉమా శివ, సతీష్, ఉదయ్, బిక్షం, వెంకట నర్సు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

## - బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ది ర్శించర్ల సబ్‌స్టేషన్ వద్ద ధర్నా





**నేరేడుచర్ల,సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):**

రైతులకు ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్ల మండల పరిధిలోని దిర్శించర్ల సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమంలో భాగంగా మండల, పట్టణ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు మాట్లాడుతూ రైతులు సాగు పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విద్యుత్ కోతల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక నష్టపో యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.రైతుల ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకుని కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్, 3వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ ఎంపీపీ చెన్నబో యిన సైదులు,మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్,ఇంజ మూరి యశోద రాములు,మాజీ మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్,సీనియర్ నాయకులు ఇనుపాల పిచ్చిరెడ్డి, గుర్రం మార్కండేయ,మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, చిట్యాల శ్రీనివాస్,దిర్శించర్ల బీఆర్ఎస్ నాయకులు పార్ధన బోయిన నాగరాజు,పత్తేపురం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్ రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్6 (ప్రజా జ్యోతి)**




పేద,ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిలో క్రమశిక్షణ,నైతిక విలు వలను పెంపొందించడంలో పల్ రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవన్ లో పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్యూటర్లు, కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు నిత్య జీవితంలో క్రమశిక్షణ ఎంతో కీలకమని,ఫౌండేషన్ అంది స్తున్న ప్రోత్సాహం ఎందరో పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తోందని ప్రశంసించారు. ఫౌండేషన్ చైర్మన్ శాంతి మాట్లాడుతూ,సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో,ముఖ్యంగా తెలుగు,ఇంగ్లీష్,గణిత అంశాల్లో ప్రాథమిక నైపుణ్యాలు (బేసిక్స్) నేర్చుకునేలా ట్యూటర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్థాయికి తగినట్లుగా బోధిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను నిరంతరం పెంపొందించాలని కోరారు. అనంతరం ఫౌండేషన్ డైరెక్టర్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుపై భయం కాకుండా ఆసక్తి పెరిగేలా ఇష్టపూర్వక బోధనా పద్ధతులను అవలంబించాలని తెలిపారు. ప్రతీ విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి,వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్లు శేఖర్, రమేష్ రెడ్డి,రిజ్వాన్ బాబా, సునీత,నరసింహ,లింగస్వామి ట్యూటర్లు పాల్గొన్నారు.

# లారీని ఢీకొట్టిన డీసీఎం.. డ్రైవర్ అక్కడికక్కడే మృతి...

**మోతె సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి )**

సూర్యాపేటఖమ్మం జాతీయ రహదారిపై మోతె మండలం రాఘవాపురం ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ పింటు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మోతె పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై మోతె ఎస్సై లచ్చిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, మృతుడికి సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.



# 1000 రోజుల కాంగ్రెస్ తుగ్లక్ పాలనలో చేసిందేమీ లేదు

## తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**దేవరకొండ, సెప్టెంబర్ 06,(ప్రజా జ్యోతి) :**

కేసీఆర్ ని రాజీనామా చేయాలని అడిగే ముందు.. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి 100 రోజుల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులైనా ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదు.తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ......1000 రోజుల పాలనలో ప్రజలకు చెప్పుకోవడానికి చేసిందేమీ లేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శలు చేస్తూ, రాజీనామా చేయాలని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా.. ఒక్క గ్యారెంటీని కూడా సంపూర్ణంగా, సక్రమంగా అమలు చేయలేకపోయారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుపై ఆగ్రహంతో ఉన్నారని రవీంద్ర కుమార్ అన్నారు. హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వంపై నిందలు వేయడం, ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం ద్వారా కాంగ్రెస్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేదని అన్నారు.కేసీఆర్ ని రాజీనామా చేయాలని డిమాండ్ చేసే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని, ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనపై



తెలంగాణ ప్రజలు తమ తీర్పును ఇప్పటికే ఇచ్చేశారని, హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలి. అని డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు.

# ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పానుగోడు విద్యార్థుల ప్రభంజనం

### - వాలీబాల్,కబడ్డీలో ఆరు బహుమతులు కైవసం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):**

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పానుగోడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి గరిడేపల్లి మండలంలో ఆరు బహుమతులను కైవసం చేసుకున్నారు.సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన మండలస్థాయి క్రీడల్లో పానుగోడు విద్యార్థులు వాలీబాల్,కబడ్డీ విభాగాల్లో సత్తా చాటారు.పానుగోడు పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం,అండర్-14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించారు.అలాగే అండర్-17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం,అండర్-14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు.వెలిదండలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం,బాలికల విభాగం లో ద్వితీయ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నా రు.విద్యార్థులు సాధించిన విజయాలపై,విద్యార్థులను విజయపథంలో నడిపించిన ఫిజికల్ డైరెక్టర్,వ్యాయామ ఉపాధ్యాయుడిని కుంటిగొర్ల రాంప్రసాద్‌ను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నరసకుమారి, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ కటికం వేణు,హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీను, మైనం ప్రభాకర్,నిమ్మల శ్రీను, పంతంగి శ్రీనివాస్,నగేష్,మణి కుమారి,కోటేశ్వరరావు,జ్యోతి, పెద్దకోటేశ్వరరావు,సుజాత, అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర ఫలాలు బిసి, ఎస్సీ,ఎస్టీల దరి చేరడం లేదు....!!!!

## - బీసీ నేత ధనుంజయ నాయుడు ఆవేదన..

**అనంతగిరి (ప్రజా జ్యోతి) న్యూస్ సెప్టెంబర్ 6 2026**



స్వాతంత్ర వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న నేటికీ స్వాతంత్ర ఫలాలు బీసీ, ఎస్సీ,ఎస్టీల దరి చేరడం లేదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ...... ఒకపక్క దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని పాలకులు ఎన్ని కల్ల బొల్లి మాటలు చెప్పినా ఈనాటికి రేషన్ బియ్యం కోసం జనం క్యూలో నిలబడుతున్నారని సరైన వైద్యం అందక అనేకమంది హఠాన్మరణం చెందుతున్నారని నాణ్యమైన విద్య అందక పోటీ పరీక్షల్లో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు వెనుకబడిపోతున్నారని న్యాయ వ్యవస్థ కూడా పేదవాడికి అందుబాటులో లేకుండా పోయిందని అందు కొరకు ప్రభుత్వాలు ఏవైనా సరే ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత న్యాయం అందించాలని అప్పుడే స్వాతంత్ర పాలు అందరికీ అందినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఒకేసారి అంతరిక్షంలోకి 104 ఉపగ్రహాలు పంపిస్తున్న భారతదేశం భూమ్మీద ఆకలిని లేకుండా చేయలేక పోయిందని ఇంకా ఆకలి చావులు ఉన్నాయని పౌష్టికాహార లోపంతో అనేకమంది చిన్నపిల్లలు మరణానికి గురవుతున్నారని అంటే భారతదేశం అభివృద్ధి చెందాల్సినంతగా అభివృద్ధి చెందలేదనేది స్పష్టం అవుతుందని, అందుకు కారణం భారతదేశంలో పాలకుల అవలంబిస్తున్న విధానాలు ప్రధాన కారణమని అంబానీ -అదానీ లాంటి కార్పొరేటర్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ సౌకర్యం కల్పిస్తూ రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేకపోతున్న పాలకుల నిజస్వరూపాన్ని దేశ ప్రజలందరూ అర్థం చేసుకోవాలని మతం పేరుతో కులం పేరుతో ప్రజల దృష్టిని మరల్చి వారు చైతన్యం కాకుండా కేవలం చెక్క భజనలకే పరిమితం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశ జనాభాలో 92 శాతం ఉన్న బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు చైతన్యవంతమై మంచి పాలకులను ఎన్నుకుంటే మంచి ఫలితాలు వస్తాయని మతం మత్తులో ఓట్లు వేయడం ద్వారా మరికొన్ని దశాబ్దాలు వెనుకబాటు తనానికి గురవుతారని ఈ వాస్తవాన్ని దేశంలోని యువత గ్రహించి తమ కుటుంబ సభ్యులను చైతన్య పరచాల్సిన బాధ్యత జెన్ జీ యువతపై ఉన్నదని ఆయన అన్నారు. ఆయన వెంట బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం జిల్లా నాయకురాలు బచ్చు రాజ్యం, నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి ఉన్నారు

# వేయి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వపాలనలో

# పల్లెలు ధ్వంసం..

## - మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

## - గ్రామాల్లో పడకేసిన పరిశుద్ధం...





**నిడమనూరు, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**

రాష్ట్రంలో వేయి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన లో గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పోరకబట్టి రోడ్లు ఊడిచి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం విమర్శించడం తప్ప ఈ వెయ్యి రోజుల కాలంలో కొత్తగా రాష్ట్రానికి గాని గ్రామీణ అభివృద్ధి కానీ చేసింది ఏమీ లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పల్లెల్లో పారిశుధ్యం లోపించి అభివృద్ధి పడకేసిందని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గ్రామపంచాయతీలు అభివృద్ధికి దూరమైయినట్లు ఆరోపించారు .గడిచిన 33 నెలల కాలంలో గ్రామీణ అభివృద్ధికి పల్లెల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు.గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం భావించి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం కృషి చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిని పల్లె ప్రగతిని తుంగలో తొక్కిందని అన్నారు. దోచుకోవడం దాచుకోవడమే కాంగ్రెస్ పార్టీ నాయకులు నైజం అయిపోయిందని ఆరోపించారు .రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో గ్రామపంచాయతీలో అభివృద్ధి కుంటుపడిందని వీధిలైట్లు కూడా వేసుకునే పరిస్థితి లేదన్నారు.వెయ్యి రోజులైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తీరు మారలేదన్నారు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడిన చందంగానే ప్రస్తుతం కూడా ముఖ్యమంత్రి అలాగే మాట్లాడుతున్నాడూ అది ఆయన స్థాయికి తగ్గట్లు కాదంటున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాష్ట్ర ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.వచ్చే రెండు ఏళ్లలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెట్టడం ఖాయమన్నారు.ఆయన వెంట మాజీ మండల అధ్యక్షులు తాటి సత్యపాల్, బొల్లం సైదులు, మాజీ పట్టణ అధ్యక్షులు మాచర్ల దాసు,నల్లబోతు వెంకటేశ్వర్లు,లకుమాల మధు బాబు, మాజీ ఎంపీటీసీ బత్తుల నరేందర్,పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్ , కేశ శంకర్, సర్పంచ్ లు కురుమేటి నర్సింహా, వీరబోయినా నాగరాజు, కొండల్ ముదిరాజ్, గన్నేపాక లక్ష్మణ్, ఉన్నం ఈశ్వర్, లకుమాల లింగయ్య భాస్కర్, జమ్మలపూడి నర్సింహా,పసుల రవి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# జంగా వెంకటయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 06, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యను ఆదివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేకంగా పరామర్శించారు. వ్యవసాయ పనుల్లో భాగంగా మోటర్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో వెంకటయ్య విద్యుత్ షాక్ కి గురై, హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాద విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆదివారం గ్రామానికి వచ్చి ప్రత్యేకంగా పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు దాములూరురంగారావు, రవీందర్ నాయక్, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల ఫణి కుమార్, సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్‌కు ఘన సన్మానం

## - రైతులు, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా 32 ఏళ్లుగా అవినీతిరహిత ప్రజాసేవ

## - రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ఉత్తమ్ దంపతులు

**నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి:**

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. మునగాల మండలం కృష్ణానగర్ నుంచి నడిగూడెం మండలం రామాపురం మీదుగా జరుగుతున్న ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గజమాలతో మంత్రిని సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వేపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, మాజీ పీసీసీ అధ్యక్షుడిగా 32 సంవత్సరాలుగా అవినీతికి తావులేకుండా, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని కొనియాడారు. రోజుకు దాదాపు 18 గంటలు రైతులు, విద్యార్థుల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు.సన్న బియ్యం, రేషన్ కార్డులు, సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, నవోదయ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, వంద పడకల ఆసుపత్రి, నూతన కోర్టు భవనం, ఎత్తిపోతల పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు.రైతుల సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విద్యావైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ, మౌలిక వసతులను మెరుగుపరుస్తున్న ఘనత ఉత్తమ్ దంపతులకే దక్కుతుందని అన్నారు. వారి నాయకత్వంలో రానున్న రోజుల్లో రెండు నియోజకవర్గాలు మరింత అభివృద్ధి సాధించి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, షేక్ నజియా రియాజ్, కృష్ణానగర్ సర్పంచ్ బేతం లలిత రాంరెడ్డి, నాయకులు గుండు పెద్ద శ్రీను, కాసాని బడేటి వెంకటేశ్వర్లు, కాసాని శివలింగం, బాణాల నాగరాజు, గోపిరెడ్డి, లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సూరగాని భద్రాజీగౌడ్, నడిగూడెం యూత్ అధ్యక్షుడు పల్లపు గోపాల్, భారీ వెంకన్న, సూరగాని వెంకటేశ్వర్లు, ధరావత్ రాము నాయక్, బానోత్ సైదా నాయక్, అలావుల



రామారావు, సాయిబాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ లో హాలియా విద్యార్థుల ప్రతిభ

## - కరాటే బెల్ట్ గ్రేడింగ్‌లో ఘన విజయం

**హాలియా,సెప్టెంబర్6(ప్రజా జ్యోతి)**




జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నకిరేకల్ వేదికగా నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో హాలియా పట్టణానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు.తెలంగాణ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రాపోలు సుదర్శన్ పర్యవేక్షణలో అత్యంత కఠినంగా జరిగిన ఈ గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు తమ మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలతో విన్యాసాలు చేసి తదుపరి స్థాయి బెల్ట్‌లను కైవసం చేసుకున్నారు.ఈ పరీక్షల్లో విశేష ప్రదర్శన కనబరిచిన ఉమైమా అతుఫా హుదా,నిఖిలేష్,శివ పార్థు బ్లూ బెల్ట్' సాధించగా షేక్ అఫ్నాన్ హాది,యశ్వంత్, మోక్షిత్ 'గ్రీన్ బెల్ట్' దక్కించుకున్నారని కోచ్ సెన్సాయ్ వెంకట్ వెల్లడించారు. అబ్దుల్ వహాబ్ జూనియర్ రెడ్ బెల్ట్' సాధించి సత్తా చాటారని తెలిపారు.చిన్న వయసులోనే కరాటేలో శిక్షణ పొంది,ఉన్నత స్థాయి బెల్ట్‌లకు ఎంపికైన విద్యార్థులను తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# చెరువులకు నీటి కోసం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ చొరవ ఎల్-34 లిఫ్ట్ ద్వారా నీరు విడుదలకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హామీ

**నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి:**



నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ చెరువు, సారంగయ్య చెరువులకు ఎల్-34 లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపడతామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు.ఎల్-34 లిఫ్ట్‌కు ఆపరేటర్ లేకపోవడంతో నీటి విడుదల నిలిచిపోయిన విషయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. చెరువులు ఎండిపోతుండటంతో భవిష్యత్తులో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని వివరించి, వెంటనే నీటిని విడుదల చేయించాలని కోరారు.ఎమ్మెల్యే సూచన మేరకు వేపూరి తిరుపతమ్మ సుధీర్ నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రాంప్రసాద్‌ను కలిసి సమస్యను వివరించారు. అవసరమైతే లిఫ్ట్ ఆపరేటర్ ఖర్చును తాము భరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.దీనిపై స్పందించిన డీఈ రాంప్రసాద్ త్వరలోనే ఎల్-34 లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రెండు చెరువులకు నీరు అందే అవకాశం ఏర్పడింది.

# దీపకుంట గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

- బోనమెత్తిన మహిళలు.. అమ్మవారికి ప్రత్యేక పూజలు..
- అమ్మవారి నామస్మరణతో మార్మోగిన దీపకుంట గ్రామం..

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి ):**

దీపకుంట గ్రామంలో బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోలాహలం, సంప్రదాయ సంబరాలతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు అజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ తెలుగమల్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా జనరల్ సెక్రెటరీ బొగారి రామకృష్ణ, మాజీ సర్పంచ్ చింతపల్లి జయమ్మ, వార్డు సభ్యులు, దీపకుంట గ్రామ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి రవి, అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మదరి కోటేష్ తో పాటు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.





# బాధితులకు అండగా నిలవడమే 'హెచ్ఆర్సీసీఐ' ధ్యేయం

- పేదల సేవలోనే నిజమైన సంతృప్తి
- ఘనంగా సంస్థ 9వ వార్షికోత్సవం
- చౌటుప్పల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ
- జిల్లా చైర్మన్ వడ్డేపల్లి నరసింహ



**చౌటుప్పల్, సెప్టెంబరు 6 (ప్రజా జ్యోతి)**

ఆపదలో ఉన్న బాధితులకు అండగా నిలుస్తూ, సమాజంలో మానవతా విలువలను కాపాడటమే మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (హెచ్ఆర్సీసీఐ) ప్రధాన ధ్యేయమని సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ వడ్డేపల్లి నరసింహ స్పష్టం అన్నారు. హెచ్ఆర్సీసీఐ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత తొమ్మిదేళ్లుగా సంస్థ ఆధ్వర్యంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణతో పాటు నిరంతరం ఎన్నో సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు తమ వంతుగా బాసటగా నిలవడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని, ఆపదలో ఉన్న వారు ఎవరైనా సంస్థను సంప్రదిస్తే తగిన న్యాయం, సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పేదలకు సాయం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ చౌటుప్పల్ డివిజన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీనివాస్, ముఖ్య నాయకులు గడ్డం జలంధర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ వైష్ణవి, ఆసుపత్రి వైద్య సిబ్బంది, నర్సులు మరియు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చందనపల్లి లో ఘనంగా బోనాల పండుగ..

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి ):**

మండలంలోని చందనపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులతో కలిసి మహిళలు బోనాలు ఎత్తుకొని ఆడుతు పాడుతు గ్రామదేవతల దేవాలయాలకు చేరుకొని గ్రామ దేవతలకు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మీ గోవర్ధన్ మాట్లాడుతూ బోనాల పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి మనలోని ఐక్య మత్యానికి ప్రతీక అని ఇలాంటి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో మన గ్రామం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పుల మురళి, తెలుగు మల్ల శ్రీను, ఏశ మల్ల గురువయ్య, తెలుగు మల్ల రామలింగయ్య, రవి, తెలుగు మల్ల అనిల్, గాదరి సాయి, వార్డు సభ్యులు, మహిళలు గ్రామస్తులు, కుల పెద్దలు తదిరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ నాయకులు హద్దుమీరి మాట్లాడితే ఊరుకునేది లేదు..!

## మీకు రాజకీయ సమాధి తప్పదు

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):**

గత పది ఏళ్లు అధికారం అనుభవించి దోచుకొని, దాచుకోవటానికి అలవాటు పడిన గాదర్ కిషోర్ అధికారం పోయేసరికి కాంగ్రెస్ ప్రభుత్వం పైన, మా ఎమ్మెల్యే పైన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావ్, ఇలాంటి తింగర మాటలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెంటపడి తరుముతారని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చి ఒక హామీ కూడా నెరవేర్చకుండా పదేళ్లు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేస్తే కెసిఆర్ కి భజన చేసుకుంటా వారి కాళ్ల దగ్గర పడుకున్నా చరిత్ర నీదన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి, మాట తప్పితే  అప్పుడు ఎందుకు మాట్లాడలేదు రా సన్యాసి కిషోర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి తో పాటు నలుగురు దళిత ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోదళితులకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఎందుకు అడగలేదుఅని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోమహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంటే కళ్ళు కనిపించడం లేదా అన్నారు .దళితులకు మూడు ఎకరాలు అని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ ఒక్కడే ఫామ్ హౌస్ కట్టుకొని పడుకుంటే ఎందుకు మాట్లాడలేదు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల తోటి గ్రామాలు కలకలలాడుతుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చినట్టు ఈ కేటీఆర్,గాదరి కిషోర్, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హద్దుమీరి. మాట్లాడితే మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, రాబోయే రోజుల్లో మీకు రాజకీయ సమాధి తప్పదనిహెచ్చరించారు.




ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, బుచ్చి రెడ్డి , యువజన కాంగ్రెస్ నాయకులు దైద సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నగూడెం లో ఘనంగా శ్రావణమాస బోనాలు...

### - భారీగా తరలివచ్చిన భక్తులు

**నిడమనూరు, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) :**

మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో ఆదివారం శ్రావణమాస బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో  సర్పంచ్ పాక లింగయ్య నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణ మాసం బోనాలు జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ పాక లింగయ్య ఆధ్వర్యంలో గ్రామదేవతలు ముత్యాలమ్మ,బొడ్రాయి వద్ద నైవేద్యం పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు ,గ్రామ పెద్దలు,యువతీయువకులు ,వివిధ కులసంఘాల నాయకులు, గ్రామస్థులు , తదితరులు, పాల్గొన్నారు.



## భక్తిపారవశ్యంతో.. ఘనంగా బోనాలు

### - ముత్యాలమ్మకు నైవేద్యాలు సమర్పించిన మహిళలు

### - స్వాములవారి లింగోటంలో ఆధ్యాత్మిక శోభ



**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

స్వాములవారి లింగోటం గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు భక్తిప్రపత్తులతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం నుంచి మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను శిరస్సున ధరించి ఊరేగింపుగా బయలుదేరారు.ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమైన ఈ ఊరేగింపుతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల నడుమ పురవీధుల గుండా సాగిన బోనాల ఊరేగింపు ముత్యాలమ్మ ఆలయానికి చేరుకుంది. యువకులు డప్పు దరువులకు అనుగుణంగా ఉత్సాహంగా నృత్యాలు చేయడంతో పండుగ సందడి రెట్టింపైంది. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు.ఉత్సవాల్లో సర్పంచ్ బీమిడి ప్రదీప్, శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేశ్, ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన... హామీలు అమలేది?

## - గ్రామాల్లో అధ్వానంగా పారిశుద్ధ్య పరిస్థితులు
## - ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ భగ్గుమంది.. తక్షణ చర్యలకు డిమాండ్.

**నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సూచనలతో చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో పారిశుధ్య సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు పలు హామీలను వెయ్యి రోజులు పూర్తయినా పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్రామాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి, మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పారిశుధ్య లోపాలతో దోమల బెడద పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల మందు పిచికారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల పారిశుధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బోనగిరి ఉపేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి కాసాని సతీష్, ఎస్.కె. జలీల్, శ్రీరాముల శేషు, ఎస్.కె. గౌస్, దున్నా రవి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ టౌన్‌లో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

**దేవరకొండ, సెప్టెంబర్ 06, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ బజార్‌లో ముత్యాలమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భారత్ రాష్ట్ర సమితి దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు వడ్త్య రమేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, గౌరవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండాల అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు నేతల వెంకటేష్, పంగ అజయ్, మహేష్‌లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# ఎస్ఎల్బీసీ,వరద కాలువ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

## - రాష్ట్ర రైతు సంఘం కన్వీనర్ కూన్ రెడ్డి నాగిరెడ్డి

**హాలియా,సెప్టెంబర్6(ప్రజా జ్యోతి)**



నల్గొండ జిల్లా ప్రజలకు, పశువులకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎస్ఎల్బీసీ,వరద కాలువల నీటితో పరిధిలోని చెరువులు,కుంటలను తక్షణమే నింపాలని రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కూన్ రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎస్ఎల్బీసీ,వరద కాలువకు అధికారులు నీటిని విడుదల చేసినప్పటికీ,ఆ నీటిని చెరువులు,కుంటల్లోకి మళ్లించకపోవడంతో ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం,నీటిపారుదల శాఖ అధికారులు కేవలం నీటిని విడుదల చేసి చేతులు దులుపుకోకుండా,సొంత పర్యవేక్షణలో నీరు చెరువులు, కుంటలకు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరారు. ఎండ తీవ్రతతో జిల్లాలో ప్రజలతో పాటు పశువులకు తాగునీటి ఎద్దడి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి,ఎస్ఎల్బీసీ,వరద కాలువల కింద ఉన్న చెరువులను నీటితో నింపేలా తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పలు గ్రామాల్లో బి ఆర్ ఎస్ నిరసన

**దామరచర్ల, సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):**

మండలం లోని కొత్తపేటతండ,గోన్యతండ,కేజేఆర్ కాలనీ గ్రామపంచాయతీలలో, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపురిత హామీల పై పల్లెల విధ్వంసం , పడకేసిన పారిశుద్యనికి నిరసనగా కార్యక్రమం చేపట్టారు. భారస దామరచర్ల మండల పార్టీ అధికార ప్రతినిధి ధనవత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ అనేక మోసపూరిత హామీల తోటి ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈరోజు పల్లెల్లో ఎటువంటి అభివృద్ధి చేయకుండా పాలనను గాలికి వదిలేసి పల్లెల్లో విధ్వంసం సృష్టిస్తూ పారిశుద్ధాన్ని, నీటి కొరత సృష్టిస్తూ ప్రజలు అనేక రకాల ఇబ్బందికి గురవుతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా ప్రస్తుతం నాగార్జున సాగర్ లో నీటి నిల్వలు ఉన్నాయని, వ్యవసాయానికి రెండు పంటలకు నీళ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు శ్రీనునాయక్ స్వాతి శ్రీను నాయక్ , మాజీ సర్పంచ్ లు ధనవత్ శారదాసచిన్ నాయక్, రాంసింగ్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ ధనవత్ నాగు నాయక్, గ్రామాశాఖ అధ్యక్షుడు శంకర్ నాయక్,దశ్రు నాయక్,నాయకులు రవినాయక్, రాజేందర్, నాగార్జున,అఖిల్,బాల నాయక్, బాబు, సతీష్, వెంకటేష్,పవన్,గణేష్,దినేష్,మహేష్,దేవదాస్,బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## పులిగిల్లలో ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పణ

**వలిగొండ సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి న్యూస్)**

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామదేవతల బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను దప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.

**రజక సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ, మైసమ్మ దేవతలకు బోనాలు**



అంతేకాకుండా గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బంగారు మైసమ్మ తల్లి దేవతలకు బోనాలు సమర్పించారు. అందులో భాగంగానే రజక మహిళలు భోనం కుండలను కుంకుమ పసుపు వేప కొమ్మలతో అలంకరించి దప్పు వాయిద్యాల మధ్య, శివ సత్తుల పూనకాలతో అమ్మవార్లకు నైవేద్యం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష మల్లేష్, ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, వార్డు సభ్యులు వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నిడమనూరులో ముగిసిన స్పెషల్ ఓటర్ల క్యాంపెయిన్:

## - తహసీల్దార్ జంగాల కృష్ణయ్య

## - కొత్త ఓటు నమోదు,సవరణలకు అవకాశం




**నిడమనూరు,సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):**

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు నిడమనూరు మండలంలో శనివారం , ఆదివారం రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించినట్లు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బిఎల్వో లు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. మండలంలోని శాఖాపురం గ్రామంలో నూతన ఓటర్లకు రెండు రోజులలో సుమారు 20దరఖాస్తులు ఆయా పత్రాలను బిఎల్వో బారెడ్డి అనుషారెడ్డి కి అందించినట్లు ఓటర్లు పేర్కొన్నారు .01అక్టోబర్ 2026 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు కొత్త ఓటు కోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటు తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7, ఓటర్ కార్డులో కర్రెక్షన్లు లేదా ఓటు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మార్చుకోవడానికి ఫారం-8 సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని పార్టీల బిఎల్ఎ లు కూడా బిఎల్వో లతో పాటు హాజరవుతారని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎన్నికల ఇంచార్జీ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ ,ఎంఆర్ ఐలు సైదులు



, ఎన్ఆర్ఐ ఆఫీజ్, సూపర్ వైజర్ లు బి ఆంజనేయులు,జే ఈశ్వర్,బి. సైదులు , మోహన్ కృష్ణ,బిఎల్వో లు బారెడ్డి అనుషా రెడ్డి ,లింగం,ఝాన్సీ,బిఎల్వోలు ,ఓటర్లు,తదితరులు ,పాల్గొన్నారు .

# అన్నారంలో ముత్యాలమ్మ, మారెమ్మ తల్లి విగ్రహావిష్కరణ

**కట్టంగూరు, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):**



కట్టంగూరు మండలం అన్నారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి, మారెమ్మ తల్లి ఆలయ నిర్మాణం, విగ్రహావిష్కరణ కార్యక్రమాలు ఆదివారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చిలుముల సైదులు, సామ సుధాకర్ రెడ్డి, పెనర శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, కక్కిరేణి సైదులు, మందడి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.కావాలంటే ఇదే వార్తను ఒ-ప్రింట్ మీడియా స్టైల్‌లో మరింత పక్కాగా, ఆకర్షణీయమైన 23



# జిట్టన్న జ్ఞాపకాల్లో పోచంపల్లి.. ఘనంగా రెండో వర్ధంతి

## - జిట్టన్న ఆశయాలే స్ఫూర్తి.. పార్టీలకతీతంగా ఘన నివాళులు





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా నాయకుడు స్వర్గీయ జిట్ట బాలకృష్ణారెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద ఆయన అభిమానులు, అలాగే తెలంగాణ మండల ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో జిట్ట బాలకృష్ణ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. జిట్టన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నమస్కరించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. పార్టీలకతీతంగా అభిమానులు, జిట్ట యువసేన నాయకులు పాల్గొని జిట్టన్నతో తమకున్న అనుబంధాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో జిట్ట బాలకృష్ణారెడ్డి పోషించిన పాత్ర, ప్రజల సమస్యలపై ఆయన చూపిన చొరవ, ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. జిట్టన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.జిట్టన్నను అభిమానించే వారు పార్టీలకతీతంగా ఒకే వేదికపైకి వచ్చి నివాళులర్పించడం ఆయనకు ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనమని అన్నారు. ఆయన చూపిన సేవా మార్గంలో నడుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిట్ట యువసేన నాయకులు కొమ్ము భానుచందర్, రామిడి యాదిరెడ్డి, ముద్దం సత్యం యాదవ్, వంగూరు స్వామి, రామాంజనేయులు గౌడ్, చింతల రామకృష్ణ, కాసుల సుధాకర్ గౌడ్, రావుల యాదగిరి, సిద్ధులు, నేత బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్, రాజు నాయక్, రాజు గౌడ్, చిలువేరు భూషణ్, భరత్ రెడ్డి, నవీన్ కుమార్ గౌడ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాకీ హామీలు నెరవేర్చాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు సందీప్ నాయక్ డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నాయకుల పిలుపు మేరకు గార కుంటతండలో వ్యవసాయ కూలీ లకు బాకీ హామీల కార్డుల ను పంపిణీ చేశారు.మహిళలకు రూ.2,500,కౌలు రైతులకు రూ.15 వేలు,విద్యార్థులకు స్కూటీలు,కళ్యాణలక్ష్మికి తులం బంగారం,కేసీఆర్ కిట్ పథకం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నరేందర్ నాయక్,రవీందర్ నాయక్,పాండుబాబు,దివాకర్, నెహ్రూ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# లారీ ఆగితే.. గంటసేపు రాకపోకలు బంద్!

## మర్రికుంట బ్రిడ్జికి కొత్త బ్రిడ్జి మంజూరు చేయాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్06(ప్రజా జ్యోతి):**

మండలంలోని పురాతన మర్రి కుంట బ్రిడ్జి దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా బ్రిడ్జిపై ఓ లారీ అక స్మాత్తుగా మరమ్మతుకు గురై నిలిచిపోవడంతో దాదాపు గంట సేపు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో లారీని దాటి మరో వాహనం వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఇరు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి.పురాతనమైన ఈ బ్రిడ్జిపై నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తు న్నాయి.ఒక లారీ బ్రిడ్జిపై నిలిచి పోతేనే గంటసేపు ట్రాఫిక్ నిలిచి పోవడం బ్రిడ్జి పరిస్థితికి అద్దం పడుతోంది.అత్యవసర ప్రయాణికులు,విద్యార్థులు, ఉద్యోగులు,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మర్రికుంట బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. రాకపోకలకు కీలకమైన ఈ మార్గంలో విశాలమైన,ఆధునిక సౌకర్యాలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకుని కొత్త బ్రిడ్జి నిర్మాణా నికి చర్యలు చేపట్టి ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# ఉత్సాహంగా 'ఉట్ల' సంబరం

## - కొయ్యలగూడెంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - విజేతలకు నగదు పురస్కారాలు ప్రదానం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన ఉట్ల సంబరాల్లో గ్రామానికి చెందిన యువకులు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా పాల్గొన్నారు. పైకి, కిందకు





కదులుతున్న ఉట్టిని కొట్టేందుకు యువకులు పోటాపోటీగా విన్యాసాలు ప్రదర్శించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సంతోష్ కుమార్, గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న, ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి తదితరులు ఉట్టి తాడు లాగే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని యువతను ప్రోత్సహించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాలు, యువకుల కేరింతల నడుమ ఆలయ ప్రాంగణమంతా పండుగ కోలాహలం నెలకొంది. ఉట్టిని విజయవంతంగా పగులగొట్టిన విజేత యువకులకు ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో నగదు పురస్కారాలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిగ్ బాస్ 10లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన 'హాలియా' ముద్దుబిడ్డ అమాన్...

## - జియో హాట్‌స్టార్ ఓటింగ్‌లో సరికొత్త రికార్డు!







**హాలియా,సెప్టెంబర్6(ప్రజా జ్యోతి)**

ప్రతిష్టాత్మక రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 10లోకి ఉమ్మడి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణానికి చెందిన యువకెరటం అమాన్ అత్యంత ఘనంగా అడుగుపెట్టారు. ఈ సీజన్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన డిజిటల్ ఓటింగ్ ప్రక్రియలో అమాన్ అత్యధిక ఓట్లు సాధించి వార్తల్లో నిలిచారు. జియో హాట్‌స్టార్ ద్వారా జరిగిన ముందస్తు ప్రజాభిప్రాయ సేకరణలో ప్రేక్షకుల నుండి అనూహ్యమైన ఆదరణ దక్కించుకున్న ఆయన, అత్యంత ప్రజాదరణ పొందిన పోటీదారుగా బిగ్ బాస్ వేదికపైకి చేరుకున్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి,తన కృషి,పట్టుదలతో ఈ స్థాయికి చేరుకున్న అమాన్ విజయం పట్ల నల్లగొండ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బిగ్ బాస్ వేదికపైకి ఆయన అడుగుపెట్టిన క్షణం హాలియా పట్టణంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో అభిమానులు,యువత పటాకులు కాల్చి,మిఠాయిలు పంచేసి వేడుకలు జరుపుకున్నారు. ప్రజాదరణే ప్రాతిపదికగా సాగిన ఓటింగ్‌లో రికార్డు స్థాయి ఓట్లను రాబట్టడం అమాన్ సంపాదించుకున్న ప్రజాదరణకు అద్దం పడుతోంది. బిగ్ బాస్ సీజన్ 10లో అమాన్ తనదైన శైలిలో రాణించి విజేతగా నిలవాలని జిల్లా వాసులు,అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



# భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి బోనాలు

**చింతలపాలెం, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**



ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగతో చింతలపాలెం మండల కేంద్రం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. కాంగ్రెస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై ధరించి భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. ఆలయానికి చేరుకున్న అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొనగా, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ముత్యాలమ్మ పండుగలో భాగంగా ట్రాక్టర్లను ప్రత్యేకంగా అలంకరించి, వాటికి ప్రభలను ఏర్పాటు చేసి ఊరేగింపులో పాల్గొన్నారు. కాంగ్రెస్, సీపీఐ పార్టీల రంగులతో ముస్తాబైన ట్రాక్టర్లు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, వీరం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,గంధం రామచంద్రయ్య, గుడిసె వెంకటరెడ్డి, చింత్రియాల సురేందర్, చిట్యాల రవి, షేక్ జియాలుద్దీన్, నరేందర్ రెడ్డి, అంబటి రాజశేఖర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల అధ్యక్షుడిగా పులి రాంబాబు

**మునగాల సెప్టెంబర్06(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో ఆదివారం తెలంగాణ ఆర్.ఎం.పి/ పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షుడుగా పులి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా యార్లగడ్డ బిక్షం, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి మురళి, గౌరవ అధ్యక్షులుగా వెలది వెంకటప్ప చారి,ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా అధ్యక్షులు పులి రాంబాబు మాట్లాడుతూ పరిమితి మించి వైద్యం చేయకూడదని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు, రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆర్ఎంపీలకు సూచించారు, అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగ్ క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, రాబోయే అసెంబ్లీ సమావేశంలో పారామెడికల్ ట్రైనింగ్ క్లాసులు ఆర్ఎంపీలకు సర్టిఫికెట్లు అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేసి యాక్టు తీసుకొని రావాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతరపు బ్రహ్మం, జిల్లా అధ్యక్షులు పి. లక్ష్మీనరసయ్య, సహాధ్యక్షులు రెహమతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. డాంగే, ప్రధాన కార్యదర్శి పి.రాజేందర్, కోశాధికారి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి లేళ్ల. లింగయ్య, వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

# కలాల్ వాడ లో ఘనంగా ముత్యాలమ్మ జాతర

## - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

## - బంగారు బోనమెత్తిన చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలు






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని కలాల్ వాడలో నెలకొన్న ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో ఆనవాయితీగా జరిగే జాతరను భక్తి ప్రపత్తులతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ), మాధవి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ దంపతులు అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు.వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోగిని నిషా క్రాంతి ఆధ్వర్యంలో అమ్మవారి పూజా కార్యక్రమాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. శివసత్తుల నాట్యాలు, పోతరాజుల విన్యాసాలతో పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి తదితర భరాసా నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కోలా సైదులు ముదిరాజ్, బంటు సైదులు,బంటు గిరి, బంటు రమేష్, కోలా శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, నక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నూతనకల్.. సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం స్థానిక సర్పంచ్ జట్టంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయంగా 32 వేల 400 రూపాయలు ఒక క్వింటా బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరిచే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుంది



**నూతనకల్.. సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న లు అన్నారు ఆదివారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలు 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి వెయ్యి రోజులైనా నెరవేర్చకపోగా మాయమాటలు చెబుతూ ప్రజలని మోసం చేస్తున్నారని తెలిపారు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని తెలిపారు అనంతరం ఆయా గ్రామాలలో ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ చూడి లింగారెడ్డి జక్కి పరమేష్ సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి గుగులోత్ కొటేషన్ నాయక్ జటంగి సరిత నాగలక్ష్మి ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ మల్లికార్జున్



**నూతనకల్.. సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):**

గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 10 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ఉప్పుల వీరు యాదవ్ ఉప్పల సరిత సతీష్ యాదవ్ నకిరేకంటి మధు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులున్నారు.